విషయము నెం. 125 :

యము :- శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే సర్వే నెం.150పార్టు, చినగాదిల గ్రామము కైలాస హిల్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శంఖు, చక్రం, నామము మరియు ముద్రి ఏర్పాటు చేయుటకుగాను 1 ఎకరము స్థలమును విశాఖ నగరాభివృద్ధి సంస్థ వారిచే స్వాధీన పరచబడినది - నగరాభివృద్ధి సంస్థ కమిటీ పై చర్యను ఖరారు చేయుటకు గురించి.

---

ఎజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గారు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఛైర్మన్ గారిని శ్రీ తిరుమల కొండల మీద ఉన్నట్లుగా కైలాస పర్వతము మీద శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శంఖు, చక్రం, నామము మరియు ముద్రి ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది.

ఈ కార్యాలయపు లేఖ తే/26-08-1989దీ ద్వారా కలెక్టరు, విశాఖపట్టణం వారిని, చినగదిలి గ్రామములోని కైలాస పర్వతము మీద గల 1-00 ఎకరా సర్కారు వారి భూమిని పైన వివరించిన కార్యమునకు స్వాధీనపరచమని కోరడమైనది. అదే విధముగా కలెక్టరు, విశాఖపట్టణం వారు వారి ఆదేశములను వారి లేఖ రెక.నం.8274/89-బి2, తే/29-08-1989దీ ద్వారా పైన కోరిన భూమిని భూమి బదిలీ కార్యక్రమము పెండింగులో నుండగా నగరాభివృద్ధి సంస్థకు స్వాధీన పరచవలసినదిగా మండల రెవెన్యూ అధికారి, విశాఖపట్టణం వారిని ఆదేశించిరి. ఈ భూమికి చెల్లించవలసిన ఖరీదును కలెక్టరు, విశాఖపట్టణం వారు యింకనూ తెలియపర్చలేదు.

ఈ భూమిని మండల రెవెన్యూ అధికారి విశాఖపట్టణం వారి నుండి తే/29-08-1989దీన స్వాధీన పరచుకొనడమైనది. శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారు పై ఉద్దేశించిన కార్యమునకు తే/31-08-1989దీన పునాది రాయి వేయుటకు నిర్ణయించిరి. పై నుద్దేశించిన కార్యమునకు ఈ స్థలము అత్యవసరము గాన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారికి తే/29-08-1989దీన విశాఖ నగరాభివృద్ధి సంస్థ కమిటీ వారి ఆమోదము తీసుకోకుండా తిరుపతి దేవస్థానము వారికి స్వాధీనము చేయడమైనది.

విశాఖ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు పై భూమిని నగరాభివృద్ధి సంస్థ ఆమోదం తీసుకొనకుండా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారికి స్వాధీన పరచిన చర్యను వుడా కమిటీ ఖరారు చేయవలసినదిగా కోరడమైనది.

125 Ratified. Further resolved to fix the land cost of the said one Acre of Chinagadela Village in S.No.150/P as in the case of M.V.Palem allotment.

31/8/1989.

CHAIRMAN.